అందరివాడు అంబేడ్కర్

- వైఎస్సార్‌సీపీ 'ఉత్తర' సమన్వయకర్త కె.కె.రాజు
- ఘనంగా రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు


వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న కె.కె.రాజు

సీతమ్మధార: దేశానికి ఉన్నతమైన రాజ్యాంగాన్ని అందించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు కొనియాడారు. అందరివాడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిలో నిలిచిపోయారన్నారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి కె.కె.రాజు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను విద్య చట్టం, రాజకీయ చైతన్యం ద్వారా తొలగించిన యోధుడని కొనియాడారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపల్లి గోవింద్, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి, పి.ఉషశ్రీ, కె.కామేశ్వరి, రెయ్యి వెంకటరమణ, చల్లా రజని, కె.వి.ఎన్.శశికళ, కో–ఆప్షన్ సభ్యుడు సేనాపతి అప్పారావు, రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లి సుజాత, మాజీ కార్పొరేటర్ బాక్సర్ రాజు, పార్టీ వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

200 మందికి చీరల పంపిణీ

సీతంపేట: గాంధీ హరిజన సేవా సంఘం అధ్యక్షుడు జోరీగల గణేష్ ఆధ్వర్యంలో సీతంపేట హరిజన వీధిలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, సింహాచలం దేవస్థానం ట్రస్టు సభ్యుడు సంపంగి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి చేతుల మీదుగా పిల్లలకు మిఠాయిలు, సుమారు 200 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు నడుచుకున్న నాడే ఆ మహనీయుడికి ఘనమైన నివాళి అని అతిథులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ముచ్చల పోలరావు, జోరీగల కనకరాజు, కొప్పుల వెంకటరావు, గొటివాడ నరసింగరావు, డొప్పా రమణ, అలమండ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో..

రామాటాకీస్ రోడ్డులోని ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.విశ్వామిత్ర నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత పెద్దదైన ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగం రచించి, ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అంబేడ్కర్ కలిగించారన్నారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్లు, ఆర్‌ఎంవో డాక్టర్ సౌజన్య, ఏవో డాక్టర్ కల్యాణి, ఆఫీస్ సూపరింటెండెంట్ ఈశ్వరరావు, ఉమా శ్రీనివాస్, సురేష్, నర్సింగ్ స్టాఫ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'కార్గో హ్యాండ్లింగ్ డివిజన్' ఆధ్వర్యంలో..

తాటిచెట్లపాలెం: కార్గో హ్యాండ్లింగ్ డివిజన్, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డీఎల్‌బీ కల్యాణ మండపం ఎదురుగా గల అంబేడ్కర్ పార్క్‌లో బాబాసాహెబ్ జయంతి ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి ముఖ్య అతిథి విశాఖపట్నం పోర్టు అథారిటీ డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ సీహెచ్ అవతారం నివాళి అర్పించి మాట్లాడారు. ప్రపంచ మేధావులు మెచ్చిన మహనీయుడు అంబేడ్కర్ విజయాలు, సేవలను కొనియాడారు. అసోసియేషన్ అధ్యక్షుడు మచ్చ కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పి.లింగమూర్తి, ఉపాధ్యక్షులు ఎస్.ప్రవీణ్‌కుమార్, బిబి పడాల్, డి.ఈశ్వరరావు, వి.బాలాజీ, ఎస్.శంకరరావు, సీహెచ్ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

దళితుల ఆశాజ్యోతి

కంచరపాలెం: జీవీఎంసీ 46వ వార్డు సంజీవయ్య కాలనీలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథి డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడుతూ దళిత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అప్పారావు, చిన్నారావు, గోవిందరావు, ఈశ్వరరావు, అప్పలరాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

47వ వార్డులో..

జీవీఎంసీ 47వ వార్డు అరుంధతినగర్, స్వీపర్ కాలనీ, కప్పరాడ ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో అంబేడ్కర్ విగ్రహాలకు ముఖ్య అతిథి కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. విజయ్, అప్పారావు, సుకుమార్, రాఘవులు, సురేష్, కనకరాజు, వాసు, గురువోజీ పాల్గొన్నారు.

48వ వార్డులో..

జీవీఎంసీ 48వ వార్డు బర్మాక్యాంప్‌లో దళిత సంక్షేమ సమతా సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కర్రి రమారెడ్డి చలివేంద్రం ప్రారంభించారు. దళిత నాయకులతో కలిసి అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. వృద్ధులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. జి.అప్పారావు, హేమంత్‌కుమార్, మహేష్, రామకృష్ణ, మురళీకృష్ణ పాల్గొన్నారు.

బాబా సాహెబ్ ఆశయాలు నెరవేరుద్దాం

మురళీనగర్: బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయాలు నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు అన్నారు. వార్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి, ఎన్‌జీజీవోస్ కాలనీలోని అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు, మహిళా విభాగం నాయకులు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో..

మురళీనగర్ వాకర్స్ పార్కులో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పల్లా చంద్రమౌళి, ఎల్.వెంకట సుధాకర్, వాకర్స్ ఇంటర్నేషనల్ అదనపు సెక్రటరీ జనరల్ ఆర్.సత్యనాథం, పూర్వ అధ్యక్షుడు ఎస్.బుచ్చయ్య, సంయుక్త కార్యదర్శి ఎస్.సీతారామకృష్ణ, జాలీ వాకర్ ప్రకాశరావు, ఎం.భాస్కరరావు, ఎస్.రామమోహనరావు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- మహిళా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బిర్లా కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి డిస్ట్రిక్ట్–101 పూర్వ గవర్నర్ పిల్లా అర్జునుడు, క్లబ్ అధ్యక్షురాలు ఎం.శేషామణి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాకర్ జి.లక్ష్మి ఆర్థిక సాయంతో ఆటో డ్రైవర్లకు మజ్జిగ, ఫుడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పూర్వ అధ్యక్షురాలు కె.మాధవి, జి.లక్ష్మి, బి.కృష్ణవేణి పాల్గొన్నారు.


53వ వార్డులో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కార్పొరేటర్ బర్కత్ అలీ, వెంకటరెడ్డి

- 50వ వార్డు మురళీనగర్‌లో టీడీపీ వార్డు అధ్యక్షుడు సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. బిర్లా కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూల మాల వేసి నివాళులర్పించారు. టీడీపీ నాయకులు ఎస్.రామచంద్రరావు, వై.ధాత్రి, ఎస్.సత్యనారాయణ, చక్రి, అజయ్, నాగన్న పాల్గొన్నారు.
- 49వ వార్డు శానిటరీ కార్యాలయంలో అంబేడ్కర్‌కు శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, శానిటరీ సూపర్‌వైజర్లు, వర్కర్లు నివాళులర్పించారు.

50, 51, 53 వార్డుల్లో..

మద్దిపాలెం: జీవీఎంసీ 50వ వార్డు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ పూలమాల వేసి నివాళి అర్పించారు. మహనీయుడు అంబేడ్కర్ ఆశయాలు, భావాలకు మరణం లేదని ఆయన అన్నారు. కార్యక్రమంలో పైడి కృష్ణారావు మాస్టర్, సనపల నారాయణ స్వామి, పప్పల సునీత, సనపల వరదరాజు, ఎంవీ రెడ్డి, పాతపట్నం రామ్మోహన్, సనపల రమేష్, చిటికెల శ్రీను, మురళీధర్, రెడ్డి, రవికుమార్ స్వామి, రాజేష్, సంతోష్, రఘు, రాజేశ్వరి, అప్పారావు పాల్గొన్నారు.

- 51వ వార్డు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ నివాళి అర్పించారు. అనంతరం అంబేడ్కర్ కాలనీ, అంబేడ్కర్ కాలనీ–2, రామన్ కాలనీ, ఆర్టీవో కార్యాలయం, భీమ్‌నగర్, గాంధీనగర్, మహత్ కాలనీల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలతో నివాళులర్పించి బాబాసాహెబ్ గొప్పతనాన్ని కొనియాడారు. కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీను, బి.తిరుమలరావు, మెట్ట దమయంతి, పప్పల లక్ష్మణరావు, కరిమిరెడ్డి శ్యామ్, రత్నం, వై.వరలక్ష్మి, నూకరాజు, ధర్మేంద్ర, గణేష్ పాల్గొన్నారు.
- 53వ వార్డు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి కార్పొరేటర్ బర్కత్ అలీ, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి గుజ్జు వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నరేంద్రనగర్, ఆంధ్రకేసరినగర్‌లోని అంబేడ్కర్ స్మారక గ్రంథాలయం వద్ద విగ్రహాలకు నివాళులర్పించి బాబాసాహెబ్ సేవలను కొనియాడారు. గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రజ్ఞ, బూస రామలక్ష్మి, షేక్ బాబ్జి, రామారావు, హనుమంతు, రామశాస్త్రి, గంట్యాడ దేముడు, లోక్‌నాథ్ పాత్రో తదితరులు పాల్గొన్నారు.


అరుంధతి నగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కార్పొరేటర్ కామేశ్వరి

అంబేడ్కర్‌కు పోలీసుల నివాళి

కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబాసాహెబ్ చిత్రపటానికి సీఐ ఎస్.విజయ్‌కుమార్, ఎస్‌ఐలు రవికిషోర్, షేక్ సమీర్, దివ్యభారతి, ఏఎస్‌ఐ సతీష్, సిబ్బంది నివాళుర్పించారు.

- బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ చేసిన సేవలు ఎనలేనివని స్టీల్‌ప్లాంట్ సీఐటీయూ నాయకుడు కూన వెంకటరావు అన్నారు. మాధవధార 48ఏ బస్‌స్టాప్ నుంచి జాతీయ రహదారి వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్దకు ర్యాలీగా వెళ్లి నివాళులర్పించారు. సీపీఎం నాయకులు, సనపల రాంగోపాల్‌రావు, కె.సుధాకర్ రావు, బి.టి.స్వామి, జి.ఎస్.మూర్తి, కూన సత్యనారాయణ పాల్గొన్నారు.

వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో..

దొండపర్తి: వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంత్యుత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి కార్యదర్శి సిహెచ్.రంగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. మేనేజర్ పి.హేమంత్‌కుమార్, పరిపాలన అధికారులు లక్ష్మీనారాయణ, నాగభూషణ్, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ పాల్గొన్నారు.


అంబేడ్కర్‌కు నివాళి అర్పిస్తున్న వీఎంఆర్‌డీఏ కార్యదర్శి రంగయ్య


హరిజన వీధిలో మహిళలకు చీరలు అందిస్తున్న కె.కె.రాజు, సతీష్, సంపంగి శ్రీనివాసరావు


51వ వార్డులో నివాళి అర్పించి, మాట్లాడుతున్న కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ


మురళీనగర్ వాకర్స్ పార్కులో బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు


అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పోర్టు అధికారులు, అసోసియేషన్ సభ్యులు


బాబాసాహెబ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కంచరపాలెం సీఐ విజయ్‌కుమార్, పోలీసులు


నేత్ర వైద్యశాలలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న సూపరింటెండెంట్ విశ్వామిత్ర, వైద్య సిబ్బంది


ఆటో డ్రైవర్లకు ఫుడ్ ప్యాకెట్లు అందిస్తున్న మహిళా వాకర్స్ క్లబ్ సభ్యులు

క్లుప్తంగా

చార్లీ చాప్లిన్ జయంతి రేపు

సీతంపేట: వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 16న ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో ప్రఖ్యాత హాస్యనటుడు చార్లీ చాప్లిన్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు సొసైటీ గౌరవ కార్యదర్శి నరవ ప్రకాశరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు చార్లీ చాప్లిన్ చిత్రపటానికి నివాళులు అర్పించడంతో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. అనంతరం 1940లో చాప్లిన్ నటించి, దర్శకత్వం వహించిన 'ది గ్రేట్ డిక్టేటర్' అనే సినిమాను ప్రదర్శిస్తామని చెప్పారు. దీనికి ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేత


విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేస్తున్న కొల్లాబత్తుల వెంగళరావు

కంచరపాలెం: స్థానిక రాంజీ ఎస్టేట్‌లో దళిత నాయకులు గంగరాజు, వెంకటరావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు ముఖ్య అతిథి మాజీ కార్పొరేటర్, దళిత నాయకుడు కొల్లాబత్తుల వెంగళరావు తన సొంత నిధులు రూ.20 వేలను స్కాలర్‌షిప్‌గా అందజేశారు. కార్యక్రమంలో ఎస్.జయకుమార్, ఎం.వెంకటరమణ, అరుణ్‌కుమార్, శంకర్, రాజమోహన్, పి.అప్పారావు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

అలరించిన కర్ణాటక గాత్ర కచేరీ


కీర్తనలు ఆలపిస్తున్న రాయప్రోలు రమణి

సీతంపేట: అక్కయ్యపాలెం లలితానగర్ లలితా పీఠంలో శుక్రవారం నిర్వహించిన కర్ణాటక సంగీత గాత్ర కచేరీ ఆహుతులను అలరించింది. డాక్టర్ రాయప్రోలు రమణి పలు భక్తి కీర్తనలు ఆలపించారు. గిరిరాజ సుత, శ్రీ మీనాక్షి, ఆనందామృత, బాగు మీరగాను, శ్యామల దండకం, గీతాధునిక, వందనద్యుతి, క్షీరాబ్ధి కన్యకకు కీర్తనలు అలరించాయి. ఈమెకు ఎస్.కృష్ణప్రియ వయోలిన్‌పై, టి.ఎస్.చైతన్య మృదంగంపై వాద్య సహకారం అందించారు. లలితా పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ గాయని రమణిని సత్కరించారు.

చలివేంద్రం ప్రారంభం


పాదచారులకు మజ్జిగ అందిస్తున్న కె.కె.రాజు

సీతమ్మధార: జీవీఎంసీ 14వ వార్డు బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయ ఆవరణలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. దీనిని శుక్రవారం నెడ్‌క్యాప్ చైర్మన్, పార్టీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు ప్రారంభించి మాట్లాడారు. ఎండ ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటంతో ప్రజలకు అందుబాటులో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కె.అనిల్ కుమార్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

14వ వార్డులో 'ఇదేం ఖర్మ'

సీతమ్మధార: ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు టీడీపీ 14వ వార్డు అధ్యక్షుడు గొంప ధర్మారావు ఆధ్వర్యంలో శుక్రవారం వార్డులో ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలకు ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతపై ఇంటింటికీ వెళ్లి సర్వే చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వీరభద్రరావు, జగ్గారావు, లావణ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు


ప్రజాభిప్రాయాలు సేకరిస్తున్న కె.కె.రాజు

కంచరపాలెం: ఇంటింటికీ సంక్షేమ పథకాలు చేరాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు అన్నారు. 55వ వార్డు తాటిచెట్లపాలెం పరిధి సాక్షి గణపతి ఆలయ ప్రాంతంలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ ఆయన వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీఎం వైఎస్ జగన్ పాలనపై ప్రజాభిప్రాయాలు సేకరించారు. ఇంటింటా మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అతికించారు. డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కార్పొరేటర్ శశికళ, వైఎస్సార్‌సీపీ వార్డు నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు


బాలుడికి బహుమతి అందిస్తున్న 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ తదితరులు

మద్దిపాలెం: విశాఖపట్నం స్పృహ సోషల్ రీసెర్చ్ ఫౌండేషన్, సింహాద్రి అప్పన్న ప్రచార సమైక్యల ఆధ్వర్యంలో శుక్రవారం చినగదిలి ప్రభుత్వ బాలుర వసతి గృహంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అక్కడి బాలురకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ముఖ్య అతిథి 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, ఎన్జీవోస్ ఆర్థిక సాయంతో ఈ వసతి గృహాలను ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని బాలులంతా వారి కలలను సాకారం చేసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం సనపల సూర్యనారాయణ(సూర్యం) వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు సనపల వరాహలక్ష్మీ నరసింహం అక్కడి విద్యార్థులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ సూరం రాజారావు, ఆదూరి శామ్యూల్ జాన్, వీరయ్య, సింహాద్రి అప్పన్న ప్రచార సమైక్య వ్యవస్థాపకుడు సనపల నారాయణ స్వామి, రవికుమార్, రమణ మాస్టర్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిద్ధివినాయక ఆలయ వార్షికోత్సవం


అన్నదానం ప్రారంభిస్తున్న కె.కె.రాజు, కటుమూరి సతీష్

కంచరపాలెం: జీవీఎంసీ 47వ వార్డు అంబేడ్కర్ ఎస్టేట్‌లో అంబేడ్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సిద్ధివినాయక ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులు నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ అన్నసమారాధన ప్రారంభించారు. ముందుగా ఆలయంలో వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

బాధితురాలికి ఆర్థిక సాయం


మహిళకు ఆర్థిక సాయం అందిస్తున్న సుభ

మురళీనగర్: డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం డిస్ట్రిక్ట్–101 గవర్నర్ ఉప్పలపాటి శుభ ఆధ్వర్యంలో మురళీనగర్‌లోని శ్రీకృష్ణ నిలయంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. మురళీనగర్‌కు చెందిన హృద్రోగ బాధితురాలు బి.సరోజకు రూ.15 వేల ఆర్థిక సాయం ఆమె అందించారు. డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోర్ టీమ్ సీహెచ్ జ్యోతి, పద్మజయ, స్నేహలత, ప్రమీల, మంగాదేవి, వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

ఈకో రైల్వే అంతర విభాగాల స్పోర్ట్స్ మేళా ప్రారంభం

విశాఖ స్పోర్ట్స్: తూర్పు కోస్తా రైల్వే అంతర విభాగాల స్పోర్ట్స్ మేళాను శుక్రవారం రైల్వే స్టేడియంలో డీఆర్‌ఎం అనూప్‌కుమార్ సత్పతి ప్రారంభించారు. ఈకోర్ వాల్తేర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో 13 విభాగాలకు చెందిన 19 జట్లు పలు క్రీడాంశాల్లో తలపడనున్నాయి. ప్రారంభ పోటీలో మెకానికల్ జట్టు 40 పరుగుల తేడాతో సిగ్నల్ టెలికాం జట్టుపై విజయం సాధించింది.

మాణిక్యాంబ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి


కార్పొరేటర్ అల్లు శంకరరావుకు వినతిపత్రం అందిస్తున్న మాణిక్యాంబ కాలనీవాసులు

మురళీనగర్: మాణిక్యాంబ కాలనీలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు తెలిపారు. మాణిక్యాంబ కాలనీ వాసులు శుక్రవారం ఆయనను కలిసి సమస్యలపై వినతిపత్రం అందించారు. ముఖ్యంగా తమకు సరైన రహదారి లేక ఇబ్బందులు పడుతున్నాయని, సిమెంట్ వంతెన ఇరుగ్గా ఉండటం వల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని వివరించారు. ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని కార్పొరేటర్ శంకరరావు కాలనీ పెద్దలకు హామీ ఇచ్చారు.

ప్రజలకు చేరువగా వైద్య సేవలు


హెల్త్ మేళా ర్యాలీని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఉషశ్రీ

సీతంపేట: జీవీఎంసీ 43వ వార్డు శ్రీనివాసనగర్‌లోని నరసింహనగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ ప్రశాంతి ఆధ్వర్యంలో శుక్రవారం బ్లాక్ లెవెల్ హెల్త్ మేళా నిర్వహించారు. కార్యక్రమాన్ని ముఖ్య అతిథి కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ ప్రారంభించారు. హెల్త్ సెంటర్ సిబ్బందితో కలిసి ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగంలో ఎన్నో సంస్కరణలు చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చారన్నారు. నగరంలో ఇంచుమించు ప్రతి వార్డులో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశారని చెప్పారు. వాటిలో సాధారణ వైద్య సేవలతోపాటు స్పెషలిస్ట్ వైద్య సేవలు, పలు రకాల వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు ఉచితంగా లభిస్తున్నాయని, ప్రతి ఒక్కరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఉషశ్రీ సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రంజింపజేసిన మధుర గీతాలు


సినీ గీతాలు పాడుతున్న గాయనీ గాయకులు

సీతంపేట: పాటే మీ మా ప్రాణం సంగీత సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ప్రేక్షకులను రంజింపజేసింది. సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్మూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంస్థ వ్యవస్థాపకుడు నాగులపల్లి వెంకటేశ్వరరావు అమ్మను స్తుతిస్తూ పాడిన పాట ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంది. పళ్ల వెంకటేష్ నిర్వహణ, వ్యాఖ్యానంలో నగరానికి చెందిన పలువురు గాయనీ గాయకులు హిట్ చిత్రాల్లోని పాటలు ఆలపించి ఆకట్టుకున్నారు. సింగర్లు మాధురి, జాస్మిన్, రత్నకుమారి, గౌరీ, బి.సత్యనారాయణ, రాజారావు, వెంకటేష్, వేణుగోపాల్, సారధి, ఆదిలక్ష్మి, రాంబాబు, సుజాత, రామ్‌కుమార్, జిలాని, కుమారి హుషారైన గీతాలు పాడి అలరించారు.